డిజిట్-మెరిట్

# 11,566

కోట్ల రూపాయలు

కల్యాణలక్ష్మి పథకం కింద మొత్తం 13,15,297 మంది లబ్ధిదారులకు అందజేసిన మొత్తం.


థర్డ్ అంపైర్



సాగునీటి వనరులను అందుబాటులోకి తీసుకురావడంలో తెలంగాణ ప్రభుత్వం కృషి అభినందనీయం. వ్యవసాయాన్ని బతుకుదెరువు కోణం నుంచి వాణిజ్య మార్గంలోకి తీసుకురావడం ముదావహం.

■ మోహన్ కందా, ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి

థౌజండ్ వాలా..






హైదరాబాద్ | ఆదివారం 29 అక్టోబర్ 2023 నమస్తే తెలంగాణ

# తెలంగాణ జైత్రయాత్ర 2023

www.ntnews.com



## మార్కెట్లకు మహర్దశ

రెండు లక్షలమందికి ఒక మార్కెట్ అనుకున్నా.. హైదరాబాద్‌లో కనీసం వంద మార్కెట్లు ఉండాలి. మండల కేంద్రాల్లోనూ మార్కెట్లు ఇరుకు వీధుల్లో ఉన్నాయి. దుమ్మూధూళీ వచ్చి కూరగాయల మీద పడుతుంటది. కూరగాయలు రెండున్నర అడుగుల ఎత్తులో ఉన్నట్లయితే అనేక రకాలైన బ్యాక్టీరియాను నివారించవచ్చు. ఇలా శాస్త్రీయ పద్ధతుల ఆధారంగా అధునాతన మార్కెట్లను నిర్మించుకుంటున్నాం.

■ కేసీఆర్

ఎటుమటం !



## డిమాండున్నట్టే!

**బీజేపీకి** అసలే అభ్యర్థులు దొరకక ఒక్కొక్కరికి డబుల్ ధమాకాగా రెండు, మూడేసి టికెట్లు ఇస్తుంటే, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు చెందిన ఒక నాయకురాలు టికెట్ అమ్ముకున్నారని పార్టీ పెద్దలపై దుమ్మెత్తిపోయడం నిజంగా వార్తే. ఈమె గోల ఏంటని రాష్ట్ర నాయకుడు ఒకరు విసుక్కున్నారు. పక్కనున్న మరో నాయకుడు జోక్యం చేసుకుంటూ... వద్దు...వద్దు ఆమెను ఏమనవద్దు. టికెట్ అమ్ముకున్నారని ఆరోపణ రావడం కూడా మంచిదే. మన టికెట్‌కు కూడా డిమాండ్ ఉందని ప్రజలకు సంకేతం పంపించినట్టు అవుతుందని సర్దిచెప్పారట. టికెట్ అమ్ముకున్నారనే ఆరోపణ పార్టీ ఇమేజ్‌ని పెంచుతుందని సదరు నాయకుడు జ్ఞాన బోధ చేసినట్టు వినికిడి. మరక కూడా మంచిదే.

సామాన్యుడి మాట



## కేసీఆర్ మాకు దేవుడే!

**పూర్వం** మా పెద్దలు ఊళ్లెమ్మటి ఆటపాటలు ప్రదర్శించేవాళ్లు. మాపటికి ఆట మొదలువెడితే, తెల్లారిందాక ఆడుదురు. ఆమ్దాని మంచిగ దొరికేది. వందల ఏండ్లు అట్లనే బతికారు. 1980 దాక దర్జాగ బతికినం. టీవీలచ్చినాంక మా బతుకులు ఆగమైనయ్. నలభై ఏళ్ల నుంచి సరిగ్గా ప్రదర్శనలు లేవు. కళాప్రదర్శనలకు సుత ఎవ్వలూ పిలుస్తలే. ఎవ్వలకన్నా దండం పెడితే కుంచెడు వడ్లు, గిద్దెడు బియ్యం దానం చేసేది. పైసలు సరిపోక గుడిసెలల్ల ఉంటున్నం. ముసలితనంలో ఏ పనీ చేతనైతలేదు. తెలంగాణ అచ్చినకాడి నుంచి మాకు మంచిగ నడుస్తుంది. కేసీఆర్ సారు మాలాంటి చేతగాని ముసలోల్ల గురించి ఆలోచించిండు. మూడు వేల పింఛన్‌తోని ఇన్ని బియ్యం, ఉప్పు, పప్పు తెచ్చుకుని బతుకుతున్నం. మా జీవితం బాగుపడ్డది. బీఆర్ఎస్ వస్తే మాకు పింఛన్లు ఇంకా మంచిగొస్తయ్. కేసీఆరే మా దేవుడు.

● గజవెల్లి కృష్ణయ్య, చిందు కళాకారుడు తీగలగుట్టపల్లి, కరీంనగర్ జిల్లా

| ప్రారంభం 2018 మార్చి | |
|---|---|
| **లక్ష్యం** మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దడం | **ఆంత్రప్రెన్యూర్లు** 5,288 |
| | **ఫండింగ్** ₹ 170.54 కోట్లు |
| **ఇంక్యుబేట్ అయిన సంస్థలు** 3,180 | **ఉద్యోగాల కల్పన** 17,575 |


నళిని, రమాదేవి, డా.గాయత్రీదేవి, శ్రీలత (ఎడమ నుంచి కుడికి)

అసలు ముచ్చట

# WE won @ hub



# తెలంగాణ మహిళ గెలిచింది!

- వీ హబ్ విజేతల మూకుమ్మడి మాట ఇది
- అతివలను అందలమెక్కించిన ఇంక్యుబేటర్
- స్టార్టప్ దునియాలో సరికొత్త సంచలనం
- కేసీఆర్ వెంటే : విమెన్ ఆంత్రప్రెన్యూర్స్

**వ్యాపార** రంగం అంటే మగవాళ్ల సామ్రాజ్యంగా చూస్తుంది సమాజం. ఒక బిజినెస్ ఐడియా పట్టుకుని శాస్‌లాంటి సెషన్‌లకు వెళితే ఆడపిల్లను పట్టించుకునే నాథుడే ఉండడు. గ్రామీణ ప్రాంతాల మహిళలు ఆంత్రప్రెన్యూర్లు కావాలంటే ఎక్కడికి వెళ్లాలో కనీసం దారి తెలియని పరిస్థితి. స్త్రీలకుండే ఈ అడ్డంకులన్నింటినీ తొలగించింది తెలంగాణ ప్రభుత్వం. ఆడవారిని వ్యాపారవేత్తలుగా మలచాలన్న మహోన్నత సంకల్పంతో అచ్చంగా వారికోసమే 'వీ హబ్' పేరిట స్టార్టప్ ఇంక్యుబేటర్‌ను ఏర్పాటు చేసింది. ఆలోచన స్థాయి నుంచి వినియోగదారులకు ఉత్పత్తిని అందించేదాకా అడుగడుగునా అండగా నిలుస్తున్నది. అయిదేండ్లలో అయిదున్నర వేల మందికి దాకా వ్యాపారవేత్తలను తీర్చిదిద్దింది వీ హబ్. ఈ స్టార్టప్ దునియా నుంచి వచ్చిన వేలమంది విజేతల్లో నలుగురు నళిని, శ్రీలత, రమాదేవి, డా॥గాయత్రీదేవి. తెలంగాణ ప్రభుత్వం వారి జీవితాల్లో ఎలాంటి మార్పును తీసుకువచ్చిందో చదవండి...

**నళిని (ట్రూలీఓ):** తెలంగాణ ఏర్పడిన తర్వాత జరిగిన మార్పులు చాలారంగాల్లో మహిళల ప్రాధాన్యం పెరగడం అన్నది మనం స్పష్టంగా గమనించవచ్చు. వాళ్ల కోసం ప్రభుత్వం చేపట్టిన రకరకాల చర్యలు, పథకాలు దీనికి కారణమని నేను అనుకుంటున్నాను. మనం ఇప్పుడు కూర్చున్న 'వీ హబ్' కూడా మహిళల్ని శక్తిమంతులు చేసేదేగా...

**శ్రీలత (మై పూజా మార్ట్):** అవును, ఐఐటీల్లాంటి విద్యా సంస్థల్లో మాత్రమే ఇలాంటివి విన్నాం. అంతేతప్ప, నేరుగా ప్రభుత్వమే స్టార్టప్‌ల కోసం ఇంక్యుబేషన్ సెంటర్ పెట్టడం చాలా గొప్ప విషయం!

**రమాదేవి (ఎఫ్‌టీ.యు):** ఎగ్జాక్ట్‌లీ! అందులోనూ అచ్చంగా మహిళా వ్యాపారవేత్తల కోసం ప్రత్యేకంగా 'వీ హబ్'లాంటి ఇంక్యుబేషన్ సెంటర్లు ప్రారంభించడం దేశంలో మరెక్కడా లేదు. అది మన తెలంగాణ రాష్ట్రంలో ఉండటం నిజంగా అదృష్టం. ఇక్కడ ప్రీ ఇంక్యుబేషన్ సెషన్స్‌కి అటెండ్ అయ్యాక నాకు ఎలాంటి వ్యాపారం చేయాలన్న దాని మీద అవగాహన వచ్చింది. వీళ్లు ఇచ్చిన భరోసాతోనే లక్షల జీతం వచ్చే ఉద్యోగం వదిలేసి వ్యాపారం వైపు మళ్లా.

**శ్రీలత:** నేను నా వ్యాపారానికి సంబంధించి మార్కెటింగ్ కనెక్ట్స్ కోసం అడిగాను. సేల్స్‌కి కూడా వీళ్లు హెల్ప్ చేస్తున్నారు. నాతో కలిసి పనిచేసేందుకు నాలాంటి ఆంత్రప్రెన్యూర్లతో కొలాబరేషన్లు ఏర్పాటు చేస్తున్నారు. అన్నింటికన్నా ముఖ్యంగా వ్యాపారం నిలబడాలంటే ఆర్థిక దన్ను అవసరం. అందుకే ప్రభుత్వం నుంచి వచ్చే గ్రాంట్లను మనం ఎలా పొందవచ్చో చెప్పడం, నాలాంటి అప్‌కమింగ్ ఆంత్రప్రెన్యూర్లకు అందివ్వడంలాంటివి చేస్తున్నారు.

**డా॥ గాయత్రీదేవి (ఫిడ్స్ మెడ్‌టెక్):** నేను మీలా టెక్నాలజీ రంగం నుంచి రాలేదు. 35 ఏండ్లుగా గైనకాలజిస్టుగా పనిచేస్తున్నాను. ప్రసవాలు చేసే సమయంలో బిడ్డ బయటికి వచ్చేందుకు వీలుగా గర్భాశయ ముఖద్వారం ఎంత తెరుచుకుంది అని తెలుసుకునేందుకు ఏండ్ల నుంచీ అక్కడ చెయ్యి పెట్టి చూసే పద్ధతే ఉంది. దానివల్ల తల్లికి తీవ్ర అసౌకర్యంతోపాటు, తల్లీబిడ్డలిద్దరికీ ఇన్ఫెక్షన్లు వచ్చే అవకాశం ఎక్కువ! అందుకే, అసలు తల్లిని తాకే అవసరమే లేకుండా డయలేషన్ ఎంత ఉందని తెలుసుకునే పరికరాన్ని కనిపెట్టాను. దాని కోసం కావాల్సిన టెక్నికల్ సపోర్ట్, వెంచర్ క్యాపిటల్ పరంగా సాయం కోసం వీ హబ్‌కి వచ్చాను. వీళ్లు బాగా సపోర్ట్ చేస్తున్నారు. ఇక్కడికొచ్చినప్పుడు అందరూ కంప్యూటర్లు నొక్కుతుంటే నాకేం అర్థమవుతాయ్ ఇవన్నీ, నేనేం చేయగలను అనుకున్నా. కానీ ఇప్పుడు ధైర్యం వచ్చింది.

**నళిని :** మేడం, చదువుకున్న మీరే అలా అంటున్నారు. వీ హబ్‌లో చాలా పల్లెటూరి నుంచి వచ్చిన వాళ్లు కూడా స్టార్టప్‌లు పెట్టి, వ్యాపారవేత్తలుగా రాణించడం మేం చూశాం. ఇక్కడ జరిగిన ఒక సెషన్‌కి నిజామాబాద్ సమీపంలోని పల్లెటూరి నుంచి ఒక అమ్మాయి వచ్చింది. కుర్చీలో కూడా ఒక మూలకు కూర్చుంది. మీరంతా చదువుకున్న వాళ్లు మేడం, నాకు మీరు చేసేవన్నీ తెలీవు... అంటూ మాట్లాడింది. కానీ, ఇక్కడికి వచ్చాక ఆమెలో ఆత్మవిశ్వాసం ఎంతో పెరిగింది. వీ హబ్ అయిదేండ్ల వార్షికోత్సవానికి కేటీఆర్ వచ్చినప్పుడు మైక్ ఇస్తే ఆమె బ్రహ్మాండంగా మాట్లాడింది. మేమంతా స్టన్ అయ్యాం!

**శ్రీలత:** అవును పల్లె నుంచి వచ్చారా, పట్నం నుంచి వచ్చారా అన్న భేద భావం లేకుండా ఇక్కడ మంచి ట్రైనింగ్ ఇస్తున్నారు. అది కూడా అందరికీ సమాన ప్రాధాన్యం ఇస్తుండటం చాలా ముచ్చటగా అనిపించింది. ఇంకో విషయం ఏంటంటే మన ఇంట్లో వాళ్లు ఇవ్వలేని ఫీడ్‌బ్యాక్, సపోర్ట్ కూడా ఇక్కడ దొరుకుతున్నది. మన వాళ్లు, బాగుందనో బాగలేదనో చెబుతారు. కానీ, మనం సాగే క్రమంలో మన పోటీదారులు ఎవరు, ఎక్కడ వెనుకబడుతున్నాం, ముందుకెలా వెళ్లాలి.. లాంటి విషయాలు వీళ్లు చక్కగా చెబుతారు.



**రమాదేవి:** అవును, నేను వేరే ఇంక్యుబేషన్ సెంటర్లకు వెళ్లాను. శాస్ (సాఫ్ట్‌వేర్ యాజ్ ఏ సర్వీస్) మీటింగ్‌లకూ హాజరయ్యాను. మహిళలుగా మనం ఒక బిజినెస్ ఐడియాతో అక్కడికి వెళ్తే, ఎవరూ మనల్ని పట్టించుకోరు. మనతో కలిసి పనిచేస్తామనీ అడగరు. కానీ వీ హబ్‌లో అలాంటి పరిస్థితి చూడలేదు! ఇక్కడ మహిళలను ప్రోత్సహిస్తున్న తీరు అద్భుతం.

**నళిని:** ఆడవాళ్లంటే... చదువు, ఉద్యోగం, ఇల్లు.. ఇది మాత్రమే అన్న భావన ఉంటుంది. కానీ మహిళ తలచుకుంటే ఏదైనా చేయగలదని నా కూతురికి చూపించడానికే నేను ఆంత్రప్రెన్యూర్‌గా మారా. అమ్మకు అవకాశం ఇస్తే ఏదైనా చేయగలదన్న నమ్మకం నా బిడ్డలో కలిగించడానికే పందొమ్మిదేండ్ల నా ఐటీ కెరీర్‌ని వదిలిపెట్టి ఇటువైపు వచ్చా. అయితే నేను ఈ దిశలో ముందుకు వెళ్లగలనన్న ధైర్యాన్ని ఇచ్చింది మాత్రం వీ హబ్ ఓన్లీ! దీని స్థాపనకు కారణం అయిన కేసీఆర్ గారంటే నాకు చాలా అభిమానం. మాలాంటి మరింత మంది మహిళలు ఉన్నతంగా ఎదగాలంటే మళ్లీ బీఆర్ఎస్ సర్కారే రావాలి. అందుకే కేసీఆర్‌కు నేను ఓటు వేయడమే కాదు, మరో వంద మందిని తీసుకెళ్లి ఓటు వేయిస్తా!!

**రమాదేవి:** మీ ఇంట్లో అని కాదు. మన సౌత్ ఇండియాలోనే ఆంత్రప్రెన్యూర్‌షిప్ మీద దృష్టి చాలా తక్కువ. ఇందులో ఆడవాళ్ల పరిస్థితి పూర్తిగా వేరు. మాది ఆన్‌లైన్ ఫ్యాషన్ డిజైనింగ్ సంస్థ. మేం మా కంపెనీ కోసం క్లాత్ కొనేందుకు సూరత్ వెళ్లాం. రెండువేల మీటర్లు కావాలంటే మా దగ్గరికి రండి, లేకపోతే రాకండి అంటూ కఠినంగా మాట్లాడారు వాళ్లు. కానీ, ఇప్పుడు మాకు ఫ్యాబ్రిక్ ఇస్తామంటూ రోజుకు వంద మెసేజ్‌లు వస్తున్నాయి. ఇలా మహిళలకు వెన్నుదన్నుగా ఉండే ప్రభుత్వాలు పదికాలాలు పచ్చగా ఉండాలని కోరుకోవాల్సిందే. అందుకే మీరే కాదు, మన ఆంత్రప్రెన్యూర్లంతా బీఆర్ఎస్ జిందాబాద్ అనాల్సిందే!

... లక్ష్మీహరిత ఇంద్రగంటి  సి.ఎం.ప్రవీణ్

ఖుల్లం ఖుల్లా



రైతుబంధు ఆపాలట ఇదేమి చోద్యం
కష్టజీవిని నష్టపరిచేందుకు ఇదేమి వైరం
రాబందుల రక్తపిపాస తీరదుగా ఘోరం
అన్నదాతల నడ్డివిరిచేలా చేస్తే అదీ నేరం

సొంత గూటికి చేరాడట ఏమీ విచిత్రం
దారి మరిచి తిరిగాడా ఇన్నాళ్లూ పాపం
ఆమ్యామ్యా కాంట్రాక్టుకు ఇదేగా మార్గం
తెలిసిందేగా 'చేతి'చలువ చేసేందుకు చౌర్యం

... దండమూడి శ్రీచరణ్

Interview

ఫ టా ఫ ట్

# రేవంత్ రెడ్డి ఓ నియంత..

**30 ఏండ్లు కాంగ్రెస్‌లో ఉండి.. ఇప్పుడు పార్టీ మారారు. ఎందుకు?**

పార్టీ అంటే నాయకుని మీద నమ్మకం ఉండాలె. కార్యకర్తలను కాపాడుకోవాలన్న సోయి ఉండాలె. ఇవేవీ కాంగ్రెస్‌లో ఉండవు. లేవు. అందుకే బయటకొచ్చిన.

**గతంలో మీరు ఒక ఎమ్మెల్యే అభ్యర్థి. ఇప్పుడు బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపు కోసం పనిచేస్తున్నారు. ఏమనిపిస్తుంది?**

నాకైతే సంతోషంగా ఉన్నది. ప్రజలకు మంచి చేసే పార్టీ తరఫున పనిచేస్తున్న. బండారి లక్ష్మారెడ్డన్న నాకు మంచి మిత్రుడు. నా మిత్రుడి గెలుపు కోసం పనిచేస్తున్నా. గెలిపిస్తా.

**రేవంత్ రెడ్డిని శాపనార్థాలు పెట్టారు. కారణం?**

రేవంత్ రెడ్డి రాజకీయ నాయకుడు కాదు. ఒక నియంత. బిజినెస్ మ్యాన్. ఒక కంపెనీకి సీఈవో ఎట్లనో కాంగ్రెస్‌కు ఆయన అట్ల అనుకుంటున్నడు. నాకు సీటు ఇయ్యలేదనో.. మరో కారణంతోనో నేను మాట్లాడటం లేదు. నా ఆవేదన నన్ను మాట్లాడిస్తుంది. ముందు ముందు ఇంకా చాలామంది నాలాంటి వాళ్లు కాంగ్రెస్ నుంచి బయటకొస్తారు చూడండి.

**ఉప్పల్‌లో ఫలితాలు ఎలా ఉండబోతున్నాయి?**

గుర్తు పెట్టుకోర్రి ఉప్పల్ నియోజకవర్గంల కాంగ్రెస్ పార్టీకి బూత్ ఏజెంట్లు, పోలింగ్ ఏజెంట్లు కూడా దొరకరు. నవంబర్ 30 నాడు మీరే చూస్తరు. 50 వేల మెజారిటీతో బండారి లక్ష్మారెడ్డి గెలుస్తడు. ఇద్దరు లక్ష్మారెడ్డిలు ఏకమయ్యారు.

**మొన్నటి వరకు బండారి వర్సెస్ రాగిడి అన్నట్టు ఉండేది. ఇప్పుడు ఇద్దరు కలిసి పనిచేస్తున్నారు. ప్రజలు ఎలా స్పందిస్తున్నారు.**

రాజకీయంగా మాత్రమే మా ఇద్దరి మధ్య పోటీ. ఇప్పుడు ఇద్దరం ఒకే పార్టీ. బండారి అండ్ రాగిడి ఈక్వల్ టు విక్టరీ. ఇక ప్రజలంటారా..? ఏం జరిగిందో వాళ్లకు తెలుసు.

■ సుంకరి


రాగిడి లక్ష్మారెడ్డి